రైతులకు పొలం బడి కార్యక్రమం

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మామిల్లగూడెం గ్రామంలో ఐటీసీ బంగారు భవిష్యత్తు సహకారంతో సొసైట్ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవరకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పిస్తూ, వరి సాగులో కలుపు నియంత్రణ చాలా ముఖ్యమైనదని ఎరువులు వేసిన తర్వాత కూలీలతో కలుపు తీయించాలని తెలిపారు. అలాగే చీడ పీడల నియంత్రణలో మెళకువలు గురించి వివరించారు, అదేవిధంగా రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గణేష్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు వినోద్, సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ సురేష్, వీరబాబు మరియు రైతులు పాల్గొన్నారు.

మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

ఒక్కొక్క విద్యార్థి కుటుంబానికి.25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ

విశాలాంధ్ర - పాడేరు : ఫుడ్ పాయిజన్‌తో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్క విద్యార్థి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఒక కార్యంలో మిగిలిపోయిన ఆహారం పెట్టి, ఆదివాసీ చిన్నారుల మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అస్వస్థతకు గురైన ఆదివాసీ విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని, కేవలం అధికారులు నిర్లక్ష్య ధోరణి, పర్యవేక్షణ లేకపోవడం కారణంతోనే తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతుందని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించి, మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆరున్నారు. ఈ ఘటనకు కారకులై ఎంతటి వారైనా సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమార్ బిమ లమ్మ, సింహాచలం, చంటి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలి : ఐటీడీఏ పీఓ

విశాలాంధ్ర - గంగవరం : విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ఉపాధ్యాయులకు ఆదేశించారు. మంగళవారం మండలం లోని వేములోవ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పరిశీలించారు. దళిత విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించుచున్నది లేనిది విద్యార్థుల క్లాస్ రూములకు వెళ్లి ప్రాజెక్ట్ అధికారి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు టైం టేబుల్ ప్రకారం సబ్జెక్టులు ఉపాధ్యాయులు చెప్పాలని ఆయన అన్నారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో పాస్ అవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యతో పాటు పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు అనారోగ్యంగా ఉన్నట్లయితే వెంటనే స్పందించి దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తీసుకుని వెళ్లి వైద్యం చేయించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతిరోజు ఆహార పదార్థాలు పెట్టాలని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట తాసిల్దార్ సిహెచ్. శ్రీనివాసరావు, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వర రావు, ఎంపీడీవో బి. శ్రీనివాసరావు, సిడిపిఓ లక్ష్మి, అసిస్టెంట్ గిరిజన సంక్షేమ శాఖ అధికారి కృష్ణమోహన్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వసతిగృహ బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి : జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బాబు

విశాలాంధ్ర - రంపచోడవరం : ఇటీవల బాలికల పై జరుగుతున్న అఘాత్యాల పట్ల వారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రంపచోడవరం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పి. బాబు అన్నారు. మంగళవారం న్యాయ సేవాదికార సంస్థ ఆదేశాల మేరకు మండల న్యాయసేవాదికార సంస్థ చైర్మన్ మరియు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి.బాబు కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయం మరియు రంపచోడవరం శివారు ఇర్లపల్లి లోని బాలికల జూనియర్ కళాశాల ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా విద్యార్థుల చదువు, ఉపాధ్యాయుల పనితీరును, లోటు పాట్లను ప్రతివొక్క తరగతులోని విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు, హాస్టల్ వసతులను, మరుగుదొడ్లను పరిశీలించి అపరిశుభ్రమైన పరిసరాలు, బాలికలకు పెడుతున్న ఆహారం, గదులు, డైనింగ్ హాల్, డారెమటరి, ఫ్యాన్ లు, ఎయస్యమ్ మొదలైన వాటి కోసం అడిగి గమనించిన ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యల పట్ల తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కోసం పాఠశాల యాజమాన్యానికి అక్కడ పనిచేస్తున్న వారికి తెలియజేసారు. ఈ బాలికల భవిష్యత్తు పట్ల మన వంతు కృషి చేయాల్సిన భాద్యత మనదే అని అన్నారు. వారికి కావాల్సిన మౌలిక వసతుల పట్ల అశ్రద్ధ తగదని తెలిపారు. అంతేగాక మండల న్యాయసేవాదికార సంస్థ యొక్క ప్రత్యేకతను తెలియజేసి విద్యార్థుల సమస్యల కోసం లీగల్ సర్వీస్ టోల్ ఫ్రీ నంబరు 15100 కు కాల్ చేసిన సరైన చర్యలు చేపడతామని మండల న్యాయ సేవాదికార సంస్థ చైర్మన్ పి.బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వై.శ్రీనివాస్, సంతోష్ కుమార్, కోర్టు సూపరిండంట్ నాగ భూషణం పాల్గొన్నారు.

స్వలాభం కోసమే ట్రస్టులు... మభ్య పడుతున్న గిరిజనులు

- విద్యార్థుల ఉసురుతీసిన నిర్వాహకులు.
- కడుపుకోతతో కన్న తల్లిదండ్రులు.
- ఆరోపిస్తున్న ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య.

విశాలాంధ్ర - చింతపల్లి : స్వలాభం కోసం ట్రస్ట్‌లు పెట్టి పిల్లలకు సకల సదుపాయాలు కల్పిస్తామని అమాయక గిరిజనులు మభ్య పెడుతున్న అనుమతులు లేని ట్రస్టులను వేయడంతో పాటు, అందుకు బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి జడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. అనకాపల్లి జిల్లా కైలాస పట్నంలో చోటు చేసుకున్న సంఘటనపై మంగళ వారం వారు మాట్లాడుతూ కైలాస పట్నం క్రైస్తవ ఆరాధన ప్రైవేటు సంస్థలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు విధించిన ఆహారం విషతుల్యం కావడంతో మన్య ప్రాంతానికి చెందిన ముగ్గురు గిరిజన విద్యార్థులు మృత్యువాత పడడం బాధాకరం అన్నారు. ఆ సంస్థ నిర్వాహకుల నిర్లక్ష్యం వలననే నిండు జీవితాలు గాలిలో కలసి పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సమగ్రమైన విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇటువంటి సంస్థలు చాలా ఉన్నాయనీ, వాటిపై చర్యలు తీసుకొని ఆయా సంస్థలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పాలనీ కోరారు. ప్రభుత్వం వెంటనే పిల్లలు కోల్పోయిన కుటుంబాలకు 50 లక్షలు రూపాయల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని, ఇటువంటి పురాణవృతం కాకుండా బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మిషనరీ హాస్టల్‌ను సీజ్ చేయడానికి చర్యలు

ఐటీడీఏ పీవో వి.అభిషేక్

విశాలాంధ్ర - అనంతగిరి : కాశీపట్నం కేంద్రంగా నిర్వహిస్తున్న హెూలీ స్పిరిట్ మిషనరీ హాస్టల్ ను పంచనామా చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ అధికారులను ఆదేశించారు. అనధికారకంగా కాశీ పట్టణంలో నిర్వహిస్తున్న హెూలీ స్పిరిట్ మిషనరీ హాస్టల్ ను పి.వో ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. మిషనరీ హాస్టల్ లో 37 మంది గిరిజన విద్యార్థులు ఉన్నారని గుర్తించారు. పిల్లలందరూ ఎక్కడ చదువుతున్నారు అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మిషనరీ హాస్టల్ నిర్వాహనకు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేవని గుర్తించి అక్కడ చదువుకున్న విద్యార్థులను దగ్గర్లో ఉన్న ఆశ్రమ పాఠశాలకు తాత్కాలికంగా తరలించాలని అధికారులను ఆదేశించారు. మండలంలో అనధికారకంగా నిర్వహిస్తున్న ప్రైవేటు వసతి గృహాల వివరాలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్, సహాయ గిరిజన సంక్షేమ అధికారి వెంకటరమణ, ఎస్సై కరక రాము, ఇఓపిఆర్డి తోట రాము మండల విద్యాశాఖ అధికారి బాలాజీ మండల ఇన్చార్జ్ తాసిల్దార్ మాణిక్యం ఆర్ ఐ పటాస్ శంకర్రావు వీఆర్వో వీఆర్వో మానవతి గ్రామ పెద్దలు పాల్గొన్నారు

వివాహిత విషాద ఘటన... గృహిణి అనుమానాస్పద మృతి

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

విశాలాంధ్ర - చింతపల్లి : చింతపల్లి మండల కేంద్రంలో గృహిణి అనుమానాస్పద మృతి కలకలం రేపింది. మండల కేంద్రంలోని నెయ్యిల వీధిలో నివాసం ఉంటున్న కర్రీ వెంకన్న కుటుంబంలో అనుమానాస్పద కలహాల కారణంగా కోడలు భారతిని భర్త అత్తమామలు కలసి తీవ్రంగా కొట్టడంతో పాటు, ఉరిబిగించి హత్య చేశారని భారతి బంధువులు ఆరోపిస్తున్నారు. బంధువులు మాట్లాడుతూ గడచిన కొన్నేళ్లుగా భార్యాభర్తల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు ఉండేవన్నారు. ఈ క్రమంలో సోమవారం రాఖీ పౌర్ణమి కారణంగా భారతి తన సోదరునికి రాఖీ కట్టేందుకు పుట్టింటికి స్వగ్రామమైన గొలుగొండ మండలం కొంగసింగి వచ్చిందని, ఈ క్రమంలో తిరుగు ప్రయాణంలో బస్సు ఎక్కిన భారతి ఇంటికి ఆలస్యంగా వచ్చింది అనే సాకుతో తీవ్రంగా కొట్టి గాయపరిచిన భర్త అత్తమామలు చంపి ఉరిబగించారని, తానే ఉరి వేసుకున్నట్లు నమ్మించే ప్రయత్నం చేశారని అనుమానం వ్యక్తం చేశారు. భర్త, అత్తమామలపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై స్థానిక సిఐ రమేష్, ఎస్సై అరుణ్ కిరణ్ లు కేసు నమోదు చేసి మృతదేహాన్ని సభ పంచనామా నిమిత్తం తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

విద్యార్థులు ఉపాధ్యాయులతో క్రమశిక్షణగా మెలగాలి

ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : విద్యార్థులు ఉపాధ్యాయులతో క్రమశిక్షణగా మెలగాలని స్థానిక అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఎమ్మెల్యే మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ఆంగ్ల సబ్జెక్టును చదివించి విద్యార్థులు ఏ మేరకు చదువుతున్నారనే దానిపై ఆరా తీసి,చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక దృష్టి సారించి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. సబ్జెక్టుల వారిగా తరగతులు బోధించిన తర్వాత వాటిపై సాయంత్రం పూట ప్రత్యేకంగా హెూంవర్క్ చేయించే విధంగా చూడాలన్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులకు గౌరవించి క్రమశిక్షణ మెలిగితే బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగ వచ్చని ఆయన చెప్పారు. అనంతరం పాఠశాల వసతి గృహంలోని స్టాక్ రూమ్ ను పరిశీలించి విద్యార్థులకు పెడుతున్న భోజనం మెనూకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీ లించారు. విద్యార్థినిలకు మధ్యాహ్నం వండిపెట్టిన భోజనాన్ని కూడా పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న భోజనం సక్రమంగా అమలు చేయాలని ఆయన ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత, డిప్యూటీ మెట్రిన్ భారతిను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరావు, వైసీపీ నాయకురాలు భవిత, పాపారావు, గణపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

విశాలాంధ్ర - చింతపల్లి : మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

డాక్టర్ మౌమిత డెబ్నత్ హత్య కారకులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : కలకత్తాలో ట్రైని డాక్టర్ పై జరిగిన అత్యాచారాన్ని, హత్యని ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ మౌమిత పై జరిగిన దాడి, మహిళలపై జరుగుతున్న అగత్యాల ఫోటోలను చేతుల్లో పట్టుకొని ' నో జస్టిస్ - నో స్టడీ ' నినాదంతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.రాజు, డి.పండు, ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలకు స్వేచ్ఛ స్వతంత్రం లేని భారతదేశం ఆక్సిజన్ లేని ప్రదేశం వంటిదని, ఆక్సిజన్ లేకుంటే మానవ మనుగడే సూన్యమని ఇది జగమెరిగిన సత్యమని అన్నారు. కలకత్తా విద్యాలయంలో ఒక డాక్టర్ మహిళా విద్యార్థి పై అఘుత్యం జరిగి రెండు వారాలు గడుస్తున్న నేటికీ సమగ్ర దర్యాప్తు చేపట్టక పోవడం అన్యాయమని, దేశంలో మహిళలకు రక్షణ ఏ రీతిలో ఉందో ఈ విచారణే నిదర్శనమని విమర్శించారు. కత్తువా, నిర్భయ, దిశ, మణిపూర్ ఘటనలతో దేశం అల్లడిపోయిందని, నేడు దానికి తోడు కలకత్తా ట్రేని డాక్టర్ హత్య అని తెలిపారు.ఇది డాక్టర్ పై జరిగిన దాడి కాదని, భారత స్త్రీ వ్యవస్థపై జరిగిన ఉగ్రవాదమని వాపోయారు. ఆంధ్ర రాష్ట్రంలో కూడా చంద్రబాబు, జగన్, పవన్ కేంద్రంపై ఒత్తిడి పెంచాలని, ఆసుపత్రులలో గల మహిళ నర్సులకు డాక్టర్లకు సిబ్బందికి తగిన ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. హత్య చేసిన దుండగులను నిర్భయ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పి. రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ నాయుకులు డేవిడ్, అఖిల్, సురేష్, సింహాచలం, మరియు పట్టణంలోని పలు విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - బెలగాం : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆధ్వ ర్యంలో మంగళ వారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్వతీపురం పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్రరాజు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలు వాడడం వలన ప్రాణాలను కోల్పోతారని తెలియజేశారు. అలాగే లైసెన్సు లేనివారు వాహనాలు నడప రాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. విద్యార్థులకు ఏ సమస్య ఉన్నా ఎవరు ఇబ్బందులు పెట్టినా 100కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఎటువంటి చెడు అలవాట్లకు లోనవ్వకుండా సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకొని తల్లితండ్రులకు మంచిపేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ జంజేటి రామారావు, కళాశాల అధ్యాపకులు ఆకుల రాజు, టి. రవి కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి హరికృష్ణ, వికాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ఎమ్మెల్యే విజయ చంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ప్రభుత్వ వసతి గృహాలలో ఉన్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా, వసతి గృహ నిర్వాహణలో ప్రత్యేక శ్రద్ధ సంరక్షకులు చూపాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల. విజయచంద్ర వార్డెన్లను కోరారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలో నియోజకవర్గ పరిధిలని ఉన్న బిసి, సోషల్ వెల్ఫేర్ వార్డెన్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు సదుపాయాలు గురించి వాకబు చేశారు. వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య నానాటికి తగ్గిపోవడానికి కారణాలు గురించి మాట్లాడుతూ వసతి గృహాల నిర్వహణలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఉన్న అపోహలను తొలగించాలని, పాఠశాలలలో పర్యటించి విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ బీసీ సంక్షేమ అధికారి అప్పన్న తో పాటు వివిధ హాస్టల్లో వార్డెన్లు పాల్గొన్నారు.

హిందీ పండిట్ ట్రైనింగ్ నోటిఫికేషన్ విడుదల చేయాలి

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి వినతి

విశాలాంధ్ర - పాలకొండ : తెలుగు రాష్ట్రాల్లో 2024-2025 విద్యా సంవత్సరానికి ఎల్పీ సెట్ (భాషా పండి తుల ప్రవేశ పరీక్ష) నిర్వహించి,హిందీ పండిత శిక్షణ కళాశాలల్లో ప్రవేశాలు కల్పించాలని హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రతినిధి బృందం కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. మంగళవారం ఈ మేరకు శ్రీకాకుళంలో కేంద్ర మంత్రిని కలిసిన హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఎస్. గైబువల్లి, ఏపీ హిందీ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు సి.ఎల్. నాయుడు, రాష్ట్ర ప్రచార సంచాలకులు కోనే శ్రీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచిపల్లి శ్రీరాములు తదితరులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఎస్. గైబువల్లి మాటాడుతూ, 1935లో స్థాపించబడిన హిందీ ప్రచార సభ గత 89 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో జాతీయ భాష హిందీ ప్రచారానికి అంకితమైందని వివరించారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఎల్పీసెట్ నోటిఫికేషన్ విడుదల చేయించి, హిందీ పండిత శిక్షణ కళా శాలల్లో ప్రవేశాలు నిర్వహించాలని కోరారు. ఏపీ హిందీ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు సి.ఎల్.నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మిగతా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించి రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, అనంతరము రామ్మోహన్ నాయుడుకి ఘనంగా సత్కరించారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలు కోసం పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - కురుపాం : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూర విద్యా విధానం- పాఠశాల విద్యాశాఖ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ 2024 - 2025 కోసం విద్యా శాఖ అధికారులు మంగళవారం ఎంఆర్సిలో పోస్టర్ విడుదల చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఎన్ సత్యనారాయణ కోరారు.14 సంవత్సరం నుండి చదవగలిగిన మరియు రాయగలిగిన పరిజ్ఞానం కలవారు అందరూ అర్హులే ..పదవ తరగతి ఫెయిల్ అయిన వారికి మరియు బడి మధ్యలో మానేసి 14 సంవత్సరాలు నిండిన వారికి పదవ తరగతి చదువుకునే అవకాశం ..ఇంటర్మీడియట్ 15 సంవత్సరాల నుండి 10వ తరగతి పూర్తి అయిన వారందరూ ఇంటర్మీడియట్ కోర్స్ చదువుకునే అవకాశం, ఇంటర్మీడియట్ మానేసిన వారికి ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం.. ఆగస్టు 31 వరకు ఫీ చెల్లించడానికి టైం ఉంది కురుపాం మరియు జూనియర్ కాలేజి కురుపాంలో ఫీ చెల్లించవచ్చునన్నారు. మన్యం జిల్లా కోఆర్డినేటర్ ఎం. సుధాకర్, కురుపాం మండల విద్యాశాఖ అధికారులు రాధాకృష్ణమూర్తి, ప్రత్యామ్నాయ పాఠశాలల అధికారి బి.అప్పలనాయుడు, మాజీ డి.సి చొక్కపు. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పీవీటీజీల సమీకృత అభివృద్ధి ధ్యేయం

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రిమిటివ్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్ (పివిటిజి)ల సమీకృత అభివృద్ధి ధ్యేయం కావాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. పి.ఎం జన్ మాన్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మంగళ వారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవ అభివృద్ధి సూచికలు గణనీ యంగా మార్పు చెందాల్సిన అవసరం ఉందన్నారు. తాగునీరు, విద్య, ఆరోగ్యం, గృహాల కల్పన శత శాతం కల్పించుట లక్ష్యంగా పని చేయాలని సూచించారు. సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ జీవన ప్రమాణాలలో మంచి మార్పులు రావాలని అన్నారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కుటుంబం యూనిట్ గా ప్రణాళికలు ఉండాలని ఆయన చెప్పారు. జన్ మాన్ కార్యక్రమంను పెద్ద ఎత్తున ఉపయోగించు కోవాలని ఆయన చెప్పారు. రహదారులు అనుసంధానం కాని గిరిజన ఆవాసాలకు రహదారులు నిర్మాణానికి సమగ్ర అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించాలని పంచాయతీరాజ్ ఇంజినీర్లను ఆదేశించారు. ప్రతి గ్రామానికి చెందిన పూర్తి వివరాలు సిద్ధంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో అవసరం ఉన్న వసతి గృహాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వరం రోజుల్లో సమర్పించాలని ఐటీడీఏ అధికారులను అదేశించారు. సీతంపేట ఐటీడీఏ పరిధిలో నిర్మిస్తున్న ఏడు బహుళార్థక వినియోగ సామాజిక భవనాలు డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. మొబైల్ టవర్లను నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆయన అన్నారు. జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి మాట్లాడుతూ వందకు పైగా జనాభా కలిగిన 43 ఆవాసాలకు 38.65 కిలోమీటర్ల మేర 19 అనుసంధాన రహదారులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. పరిపాలన అనుమతులు మంజూరు కావలసి ఉందన్నారు.ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ మరియు పార్వతీపురం ఐటీడీఏ ఇన్ ఛార్జ్ ప్రాజెక్టు అధికారి ఎస్ ఎస్ శోభిక, సీతంపేట ఐటిడిఎ ఇన్ ఛార్జ్ ప్రాజెక్టు అధికారి వి వెంకట రమణ, జిల్లా రెవిన్యూ అధికారి మరియు గృహ నిర్మాణ సంస్థ అధికారి జి కేశవ నాయుడు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి జి పగడాలమ్మ డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారి ఎం జేమ్స్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి సింహాచలం, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎం ఎన్ రాణి, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎం రుక్మాంగదయ్య, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు ఏ.మురళీధర్, జి.చినబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.విజయ పార్వతి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టరు టి జగన్మో హన రావు, ప్రోగ్రాం అధికారి ఎం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జాబ్ మేళా మంగళవారం జరిగింది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా చేపట్టిన జాబ్ మేళా కార్యక్రమంలో అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిక్ టెక్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు హాజరయ్యాయి. ఈ జాబ్ మేళాలో 62 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 29 మంది అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు ఎంపిక కాగా, 18 మంది రిక్ టెక్ ప్రైవేటు లిమిటెడ్ కు ఎంపిక అయ్యారు. అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత స్థాయికి చేరాలనే అకుంఠిత దీక్షతో పని చేయాలన్నారు. ఒక నిర్దిష్ట లక్ష్యం, ఆశయంతో జీవితానికి సోపానాలు వేయాలని సూచించారు. పనిలో పట్టు సాధించాలని తద్వారా సంబంధిత పనిలో అద్భుతాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు.సాయి కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు.

'బడి నుండి పొలం బడికి' కార్యక్రమం

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలోని చినమేరంగి బాలుర వసతిగృహంపాఠశాలలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో బడి నుండి పొలంబడికి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ జి.అన్నపూర్ణ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, చిన్నప్పటి నుండి ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రుల సహకారంతో ఎనీ టైం మోడల్ (ఏటీఎం) కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. దీని ద్వారా ఆకు - కాయకూరలు, బంతి, తీగజాతులు, దుంపజాతులు వేసుకోవడం వలన పిల్లలకు పని అనుభవంతో పాటు నేర్చుకొన్న ప్రకృతి వ్యవసాయం పద్ధతులు వారి యొక్క తల్లి,దండ్రులకు వివరించడం మరియు వారి యొక్క క్షేత్రాలలో ప్రత్యక్షంగా ఆచరించడం వలన ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడం, వినియోగించుకోవడం వలన ఆరోగ్యాలు బాగుంటాయన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - గరుగుబిల్లి/జెలగాం : ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం గరుగుబిల్లి వైద్యాధికారి డాక్టర్ సాగర్ వర్మ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సాగర్ వర్మ దోమల ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పరిసరాల చుట్టూ నీటి నిల్వలు లేకుండా దోమల పెరుగుదలను అరికట్టాలని ప్రజలకు సూచించారు. మీకు ఎటువంటి అనారోగ్యం, జ్వర లక్షణాలు ఉన్న మా సిబ్బంది గ్రామంలో అందు బాటులో ఉంటారని వైద్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. అవసరం అయితే పిహెచ్సికి వచ్చి డాక్టర్ ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉదయకుమారి, మలేరియా సబ్ యూనిట్ అధికారి సిహెచ్ ధనుంజయ కుమార్, రామకృష్ణ, పకీరు నాయుడు, విజయలక్ష్మి, జానకి, దుర్గాప్రసాద్, శంకరావు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వసతిగృహాలలో తనిఖీలు నిర్వహించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలోని అన్ని వసతిగృహాలు, చిన్నారుల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేయాలని, వసతులు,వాటికి అనుమతులు ఉన్నది, లేనిది పరిశీలించాలని, అనుమతులులేని వాటిపై చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, జిల్లా రెవెన్యూ అధికారితో కలిసి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో గల అన్ని ప్రభుత్వ, ప్రయివేటు వసతిగృహాలు, చిన్నారుల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేయాలని, వాటిలో కల్పిస్తున్న వసతులు పరిశీలించాలన్నారు. ప్రైవేట్ వసతిగృహాలు తనిఖీ చేసి అనుమతులు పరిశీలించాలని, తనిఖీలపై మండల వారీగా నివేదిక అందజేయాలని తెలిపారు. అనుమతులు లేకుండా ఎక్కడైనా వసతిగృహాలు, సంరక్షణకేంద్రాలు నిర్వహిస్తున్నట్లయితే వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అందులో గల పిల్లలను ప్రభుత్వ వసతిగృహాలకు తరలించాలన్నారు. అనుమతులు లేకుండా వసతిగృహాలు, సంకర్షణ కేంద్రాలు నిర్వహించేవారిపై కేసులునమోదు చేయాలని తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, బిసి, సోషల్ వెల్ఫేర్ అధికారులు వెంటనే అన్ని హాస్టల్ లను తనిఖీలు చేసి రిపోర్టు అందజేయాలని తెలిపారు. వార్డెన్లు వసతిగృహంలో ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వసతిగృహాలలో నాణ్యతతో కూడిన, తాజా ఆహారాన్ని అందించాలని, అనుమతి లేకుండా బయటివారు అందించే ఆహారపదార్ధాలు స్వీకరించకూడదని జిల్లా కలెక్టరు తెలిపారు. ఎవరైనా వసతిగృహంలో బోజనం ఏర్పాటుకు సిద్దపడినట్లయిన, వసతిగృహంలోనే ఆహారపదార్ధాలను వండి వడ్డించేలా చర్యలు తీసుకోవాలని, ఆహారనాణ్యతను పరిశీలించినతరువాతే పంపిణీచేయాలని తెలిపారు. ప్రభుత్వ వసతిగృహాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విషపురుగులు సంచారం లేకుండా చర్యలుచేపట్టాలన్నారు. ఈసమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి గయాజుద్దీన్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి ఎస్.కృష్ణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర అబివృద్ధి కొరకు, గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టేందు నిధులను విడుదల చేసిందని, కావున ప్రతి గ్రామంలో ఈ నెల 23వ తారీకున జరిగే గ్రామ సభలకు సంబంధిత గ్రామ ప్రజలందరు రావాలని, మండల బీజేపీ అధ్యక్షుడు తాము సూరిబాబు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. గ్రామానికి కావాల్సిన రోడ్లు,ప్రభుత్వ భవనాలు, రైతుల భూముల అభివృద్ధి,పశు గ్రాసం షెడ్లు ఈవిధంగా 38 రకాల పనులకు దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఆశా కార్యకర్త కొడుకు సైన్స్ అండ్ టెక్నాలజీలో పట్టభద్రుడు

విశాలాంధ్ర - జికే వీధి : గూడెం కొత్తవీధి మండలంలోని రింతాడ పంచాయితీ దుచ్చర పాలెం గ్రామానికి చెందిన సాగిన శ్రీరాములు లక్ష్మీ దంపతుల కుమారుడు దుర్గ ప్రశాంత్ పడాల్ ఉన్నత విద్యలో తన ప్రతిభ చాటారు. చదువులో చిన్నప్పటి నుంచి చురుగ్గా ఉండేవారు. తండ్రి శ్రీరాములు చనిపోగా ఆర్థిక ఇబ్బందులు ఎదురయి తల్లి లక్ష్మీ ఆశ కార్యకర్తగా పనిచేస్తూ దుర్గ ప్రశాంత్ ను చదివిస్తోంది.ఆయన పట్టుదలతో చదివి చెన్నై సత్యభామ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి శభాష్ అనిపించుకున్నారు. సాధారణ కుటుంబం నుంచి వెళ్లి ఉన్నత చదువు అభ్యసించడంపై గిరిజన ఉద్యోగ,ఉపాధ్యాయ, సంఘాల నాయకులు అభినందించారు. బాబాయ్ సాగిన రామరాజు పడాల్, పిన్ని పుష్పకుమారి ప్రోత్సాహంతో తాను చదువుకున్నానని, వారు సహాయ సహకారాలు ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

ప్రభుత్వ భూములు అక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : విశాలాంధ్ర రాజవొమ్మంగి?రాజవొమ్మంగి మండలం దూసరిపాము గ్రామ పంచాయతీ పరిధి,కింద్ర జంక్షన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు చెరువును ఆక్రమించి సిమెంట్ స్తంభాలు పాతారు. విషయం తెలిసిన రాజవొమ్మంగి తహసీల్దార్ అల్లు సత్యనారాయణ సంఘటన స్థలానికి వెళ్లి స్థల ఆక్రమణకు పరిశీలించి, పాతిన సిమెంట్ స్తంభాలను తొలగించారు, ఎవరైనా ప్రభుత్వ భూములను,అక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, అయితే స్థానిక వైసీపీ నేతలే ఈ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని, టిడిపి నాయకులు సామాజిక మాధ్యమంలో విషయం వైరల్ చేశారు.

చింతపల్లి ఎంపీడీవోగా ఆశాజ్యోతి

విశాలాంధ్ర - చింతపల్లి : చింతపల్లి ఎంపీడీవోగా ఆశాజ్యోతి నియమితులయ్యారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఆమెను కాకినాడ జిల్లా పెద్దాపురానికి బదిలీ చేశారు. అనంతరం సొంత జిల్లాల బదిలీల నేపథ్యంలో తిరిగి ఆమెను చింతపల్లి బదిలీ చేశారు. దీంతో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు.

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే రేగం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : గిరి వ్యవసాయ రైతులకు ప్రభుత్వం 90శాతం సబ్సిడీతో అందిస్తున్న రాజ్మా విత్తనాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసు కోవాలని స్థానిక అరుకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం కోరారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఏడి మోహన్‌రావు ఆధ్వర్యంలో సబ్సిడీతో మంజూరైన విత్తనాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే విత్తనాలను బయట విక్రయించకుండా ప్రతి ఒక్క రైతులు పండించుకుని ఆర్థికంగా లబ్ధి పొందాలని సూచించారు. ప్రభుత్వం అందించే రైతు విత్తనాలపై అధికారులు కూడా సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకుని వాటి వినియోగంపై కూడా రైతులకు అవగాహన కల్పించే విధంగా చూడాలని చెప్పారు. ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ రైతులకు సలహా సూచనలు ఇస్తూ వారి వ్యవసాయ అభివృద్ధికి సిబ్బంది తోడ్పాటు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జడ్పిటిసి బి ఈశ్వరి, సిహెచ్ జానికమ్మ, అరకులోయ జడ్పిటిసి ఎస్ రోషిని, వైస్ ఎంపీపీలు ఎస్ ఆనంద్, పి లలిత, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కే హరి, సర్పంచ్ పి వెంకట్రావు,మండల వ్యవసాయ అధికారిని నీలవేణి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినిలకు రక్షణ ఏది

జిల్లా కలెక్టర్, రాజకీయ నాయకులకు కనిపించదా ఈ సమస్య

విశాలాంధ్ర - పాడేరు : విద్యార్థి విద్యార్థినులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వం చెప్తుంటే అల్లూరి జిల్లా పాడేరు గురుకుల పాఠశాల, కళాశాల, ఏకలవ్య పాఠశాల విద్యార్థినిలకు మాత్రం రక్షణ లేకుండా పోయిందని చెప్పవచ్చు. సుమారుగా సంవత్సర కాలంలో ఓ కారు ప్రహరీ గోడకు ఢీ కొట్టి ప్రహరీ గోడ పడిపోవడంతో దాన్ని తీసి కొత్త గోడను అమరుస్తున్నట్టు హంగామా చేసి అక్కడక్కడ చిన్నచిన్న పిల్లర్ల నిమిత్తం ఇనుప రాడ్లను వేసిన పరిస్థితి నేడు నెలకొని ఉంది అయితే ఇదే మార్గంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉంది కూటమి పార్టీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి నివాసం ఇదే మార్గం గుండా ప్రయాణిస్తున్నప్పటికీ ఈ విద్యార్థినుల కళాశాల ప్రహరీ గోడ లేనట్లు గమనించలేదా దీనిపై ఎందుకు స్పందించలేదు అని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులకు ఇటు రాజకీయ నాయకులకు విద్యార్థిని విద్యార్థుల సమస్యలు ప్రజా సమస్యలు పట్టవా అని ప్రజలు వాపోతున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటి దూరంలో ఉన్న పాఠశాలలో ఆడపిల్లలు చదువుతున్న పాఠశాలకే రక్షణ కరువైతే మారుమూల ప్రాంతాల పాఠశాలలు పరిస్థితి ఏమిటో ఇట్టాగే అర్థమవుతుంది. ప్రభుత్వాలు మాత్రం విద్యార్థిని విద్యార్థుల రక్షణ ఆరోగ్య పరిస్థితులపై కోట్లాది రూపాయలు విచ్చేస్తుంటే అధికారులు మాత్రం అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉంది. వేలాదిమంది విద్యార్థినిలు చదువుతున్న పాఠశాలకు ప్రహరితోపాటు మౌలిక సదుపాయాలు లేక అవస్థలు పడుతున్నట్లు విద్యార్థినిలు తల్లితండ్రులు వాపోయారు. వసతి గృహల్లో ఫ్యాన్లు కిటికీల్లో మెస్సులు లేక దోమకాట్లకు గురై ఆసుపత్రి పాలవుతున్న పరిస్థితులు ఉన్నాయని, సక్రమంగా ప్రభుత్వం అందిస్తున్న మెనూ కూడా అమలు చేయడం లేదని విద్యార్థినిలు తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు రాజకీయ నాయకులు స్పందించి ప్రతి గురుకుల పాఠశాలలతో పాటు ఆశ్రమ పాఠశాలలు కస్తూర్బా గాంధీ విద్యాలయాలల్లో సందర్శించి విద్యార్థి విద్యార్థినులు పడుతున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని విద్యార్థినిలు తల్లితండ్రులతో పాటు విద్యార్థిని విద్యార్థులు కోరుతున్నారు.

పాఠశాలలు తనిఖీ చేసిన తహాశీల్దార్

విశాలాంధ్ర - వై.రామవరం : వై.రామవరం తహసీల్దార్ కె.అనసూయ మంగళవారం మండలంలోని పలు పాఠశాల, వసతి గృహాలు తనిఖీ చేశారు. వై.రామవరం, యార్లగడ్డ ఆశ్రమ పాఠశాలలు, పి.యర్ర గొండా ఏకలవ్య పాఠశాల, గురుకుల కళాశాల లోని విద్యార్దులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్దు లతో మాట్లాడుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ సక్రమంగా అందించాలని ఆదేశించారు.

అడ్మిషన్స్ పోస్టల్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం పదవ తరగతి ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ సొసైటీ నందు అడ్మిషన్స్ ప్రారంభించిన సందర్భంగా అడ్మిషన్స్ పోస్టల్‌ను ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆవిష్కరించారు. గిరిజన ప్రాంతంలో ఉన్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదవని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎం.సుధాకర్, సిహెచ్ శ్రీనివాసరావు, డి.సురేష్, రాజు, సన్యాసిరావు పాల్గొన్నారు.

పట్టణ ఎస్సైగా గోవింద

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పార్వతీపురం నియోజకవదానికి సంబంధించి పలువురు ఎస్ఐ లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు వీఆర్లో ఉన్న యం. గోవిందను పార్వతిపురం పట్టణ ఎస్సై 2గా నియమించారు. ఇక్కడ ఇంతవరకు ఎస్ఐగా విధులు నిర్వహించిన బి.రవీంద్రరాజును, విఆర్‌లో ఉన్న ఐ రాజారావు ను దిశా సెల్ బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ బ్రాంచ్ ఎస్సై వై. సింహాచలంను బలిజిపేట స్టేషన్ కు బదిలీ చేశారు.

ఎయిడ్స్ పై అపోహలు వీడాలి

విశాలాంధ్ర - వీరఘట్టం : ఎయిడ్స్ పై అపోహలు వీడాలని మంగళవారం మండలం కడకల్లా గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్ఐవి సుఖ వ్యాధులు, హెచ్ఐవి శోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, కండోమ్ ఉపయోగాలు గూర్చి ప్రజలకు అవగా హన కల్పించడం జరిగింది. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి సూచన మేరకు ప్రభావిత గ్రామాలైన కడకల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, వైసిపి బిటిఐ సౌజన్య తెలిపారు. ఎస్ ఎన్ పి ప్లస్ కేర్ అండ్ సపోర్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సిఎస్‌సి నుంచి లక్ష్మణ, రాంప్రసాద్, బి.అనురాధ, ఆర్ లక్ష్మి, వైసి టిఐపియు నుంచి ఎం శ్రీదేవి,రాజేశ్వరి,గ్రామ సర్పంచ్ డి సుజాత శ్రీనివాస, ఏఎన్ఎం శకుంతల,హారిక, ఆశా కార్యకర్త జి సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించం : జీసీడీఓ రాములమ్మ

విశాలాంధ్ర - సీతంపేట : కస్తూరిబా గాంధీ పాఠశాల మరియు సీతంపేట, మిని గురుకులంను జీసీడీవో రాము లమ్మ మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు నాణ్య మైన మెనూ అందించాలని, పిల్లల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, సులభతరంగా విద్యాబోధన అందించాలని తెలిపారు. అదే విధంగా మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల రికార్డ్స్ సక్రమంగా నిర్వహించాలని సూచించడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయం రికార్డ్స్ తనిఖీ

విశాలాంధ్ర - సీతంపేట : శాఖా గ్రంథాలయం వార్షిక తనిఖీ లో భాగంగా జిల్లా గ్రంధాలయ సెక్రెటరీ బి.కుమార రాజా గ్రంధాలయ రికార్డ్సను పరిశీలించారు. గ్రంథాలయంలో పుస్తకాలు, పేపర్స్, పుస్తక చందాలు, రికార్డ్స్ సంబంధించి బిల్లులు పూర్తి స్థాయిలో సక్రమంగా భద్రపరచాలని సూచించారు. గ్రంధాలయంనకు పాఠకులు పెరిగే విధంగా దృష్టి సారించాలి అన్నారు . అతనితో పాటు గ్రేడ్ 1 గ్రంథాలయ అధికారి వి.వి.శంకర్, స్థానిక గ్రంథా లయ అధికారి బబ్బురు గణేష్ బాబు, సహాయకుడు రామకృష్ణ పాల్గొన్నారు.

మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు రూ.10 లక్షలు పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : విషహారం తిని కోటవురట్ల అనాధశ్రమంలో మృతి చెందిన చిన్నారుల కుటుం బాలకు తక్షణమే రూ 10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మైదాన ప్రాంతం అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాస పట్నంలో క్రిస్టియన్ చర్స్ అధ్యర్యంలో నడుపుతున్న అనాథ పాఠశాల వసతి గృహంలోఉంటూ సమీపంలో ఉన్న వివిధ పాఠశాలల్లో గిరి విద్యార్థులు చదువు తున్నారన్నారు. ఈనెల 18న ఆదివారం ఉదయం కల్తీ ఆహారం తినడం వల్ల సుమారు 17 మంది గిరిజన విద్యార్థులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారవ్వగా, అందులో ముగ్గురు మృతి చెందరని చెప్పారు. మరో 17మంది వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. అస్వస్థతకు గురైనవిద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోనీ, ఈ సంఘటనకు కారకులైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు టి పాపారావు,బలరాం, సిహెచ్ లోకనాథం, కె దనేశ్ పాల్గొన్నారు.

వైద్య విద్యార్థిని హత్యకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - బలిజిపేట : కలకత్తా నగరంలో ఈనెల9న ఆర్జికర్ ప్రభుత్వ ఆసుపత్రులోవైద్య విద్యార్థిని హత్యాచారం చేసి, హత్యకు పాల్పడిన సంజయ్ పైన, దుండగులుపైన కఠిన చర్యలు తీసుకోవాలని సిటు జిల్లా ప్రధాన కార్యదర్శి మన్మధరావు కోరారు. మంగళవారం నాడు స్థానిక కూడల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కలకత్తా నగరం ఆర్‌జెకెఆర్ హాస్పిటల్ లో వైద్య విద్యార్థిని దుర్మార్గంగా చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దారుణానికి పడికట్టిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు పోసే డాక్టర్లను ప్రాణాలు తీయడం అత్యంత హేయమైన చర్యని తెలిపారు. దేశం దిగ్భ్రాంతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో దేశం మొత్తం డాక్టర్లు విద్యార్థులు కార్మికులు మహిళలు ఆందోళన చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఇదిలా ఉండగా ఈనెల 17, 18తేదీల్లో నెల్లూరులో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా 21న, జిల్లా వ్యాప్తంగా సిటు ఆధ్వర్యంలోఆందోళన చేయాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గేదెల సత్యనారాయణ సిపిఎం పార్టీ నాయకులు బొడ్డాన భానుమూర్తి, సుబ్బయ్య అంగనవాడి, ఆశ, మిడ్ డే, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎమ్మెల్యే జగదీశ్వరి క్యాంప్ కార్యాలయంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మరియు బ్రూ సెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలు సంబంధించి గోడపత్రికలను మరియు వ్యాక్సిన్ క్యారియర్లు ఎమ్మెల్యే జగదీశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఆవిష్కరించడం జరిగింది. పశు వైద్యాధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు ఈనెల ఆగస్టు 20 తేది నుంచి వచ్చే నెల సెప్టెంబర్ 18 తేది వరకు నియోజకవర్గ స్థాయిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు నియోజకవర్గంలో ఉన్న పాడి రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశు వైద్య అధికారి మాట్లాడుతూ మొదటి రోజు గుమ్మలక్ష్మీపురం, దుడ్డుఖల్లు, గొరడ మరియు పలుగ్రామాల్లో వ్యాధి యొక్క లక్షణాలను గురించి మరియు వ్యాధి వలన కలిగే నష్టాలు గురించి రైతులకు వివరిస్తూ వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలి. ఈ వ్యాధికి టీకాయే మార్గము అని సూచించారు. పశు వైద్యాధికారి తో పాటు సిబ్బంది టీకాలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి, వారి సిబ్బంది, నాయకులు పోలూరు శ్రీనువాసరావు, అడ్డాకుల నరేష్, కొణిశ మన్మధ, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - పాలకొండ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం ఏపీ ఎన్జీవో సంఘం,రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఎన్ఎస్-ఎస్-1,2 ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది.సుమారు 105 మంది రక్తదాతలు హాజరుకాగా,90 మందివరకు రక్తదానం చేశారు.డిగ్రీ కళాశాల విద్యార్థులతోపాటు రెవెన్యూ, ఇతర ఉద్యోగులతో సత్యసాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ %ూ%, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్పీ కృష్ణారావు శిబిరాన్ని ప్రారంభించారు.బృహత్తర కార్యక్రమాన్ని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు అన్ని సంఘాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారిని అభినందించారు. ఉమ్మడి జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షులు హనుమంతు సాయిరాం మాట్లాడుతూ రక్తనిల్వలు తక్కువగా ఉన్న సమయంలో ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో గొప్ప విశేషమన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు ఉద్యోగులు మరిన్ని చేపట్టాలన్నారు.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్ బాబు మాట్లాడుతూ రక్తహీనతతో చాలా మంది బాధపడుతున్నారని,ఈ విషయాన్ని గ్రహించిన ఎన్జీవో సంఘం శిబిరం చేపట్టం మంచిదన్నారు.కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవో బి.రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఎన్జీవో గౌరవ అధ్యక్షులు లిల్లీ పుష్పనాథం మాట్లాడుతూ తన పిలుపునకు స్పందించి రక్తదాన శిబిరానికి ఉద్యోగులు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా ఎన్జీవో అధ్యక్షులు కిశోర్,కో ఆపరేటివ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు జానకిరాము, ఆర్డీవో కార్యాలయం ఏవో నర్సింహమూర్తి,డివిజన్ అధ్యక్షులు రంగాచారి,ప్రధాన కార్యదర్శి పైల ఈశ్వరరావు, సహ అధ్యక్షులు రమేష్ కుమార్,ఎన్జీవో ఉద్యోగ సంఘ నాయకులు వెంకటేష్,రాజా, పాతపట్నటం ఎన్ఎస్ఎస్ యూనిట్ బాలరాజు ఉన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏరియా ఆసుపత్రి సూపర్‌డెంట్. నాగభూషణరావు, వైద్యులు రవీంద్రకుమారీ, రెడ్ క్రాస్ ప్రతినిధి,చైతన్య కుమార్ తదితరులు సేవలందించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలను చేరుకోవాలి



విశాలాంధ్ర - సీతానగరం : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ,కళాశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి ప్రణాళిక బద్ధంగా చదువుకుంటే ఉన్నత స్థా నాలకు చేరుకోవడం సాధ్యమని ప్రిన్సిపాల్ జేవిఎస్ మధు తెలిపారు. మంగళవారం నాడు కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంతోమంది ఉన్నతాధికారులు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో, కళాశాలలో విద్యను అభ్యసించిన వారేనని ఆయన చెప్పారు. పోటీ ప్రపంచంలో చక్కగా చదువుకుంటే ఉన్నత స్థానాలను చేరుకోవడం సులభమన్నారు. తల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చేందుకు పిల్లలు విద్యపై దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఈశ్వరరావు, రాజారావు, వెంకట నాయుడు, నారాయణరావు, ఎలా సార్ సూపరింటెండెంట్ బలరాం తదితరులు మాట్లాడి చక్కగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను అన్నదమ్ముల వలె చూడాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

ఎస్పీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు దళ సభ్యుడు

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్ ఎదుట చింతూరులో మంగళవారం మావోయిస్టు దళ సభ్యుడు లొంగిపోయాడు. ఈ మేరకు ఎస్పి చింతూరు పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వ హించారు. లొంగిపోయిన మడివి గంగ గురించి వివరించారు. చత్తీస్గడ్ రాష్ట్రం బేజి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామనగరం గ్రామ నివాసి ఆయన మడివి గంగ (23)2018 లో మావోయిస్టు పార్టీలో చేరాడని, దళ సభ్యుడిగా చేరి సదాశిగా ఉన్నతి పొందాడని ఎస్పీ తెలిపారు. అనేక నేరాలతో సంబంధం ఉందని ఈ ఏడాది పామేడు పోలీస్ స్టేషన్ పై దాడి సంఘటనలో పాల్గొన్నాడని, అలాగే జేగురుగొండ సంఘటనలో ఇద్దరు సిఆర్పిఎఫ్ జవాన్ల మృతికి కారణమయ్యాడని తెలిపారు. మావోయిస్టుల వేధింపులకు తాళలేక ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం లాంగి పోయిన మావోయిస్టులకు జరిపే సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడై తమ ఎదుట లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు. ఇలాగే ఎవరైనా మావోయిస్టులు లొంగిపోదలుచుకుంటే తమను సంప్రదించవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ గజేంద్ర కుమార్, ఎస్సై డి శ్రీనివాస్,141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

లెని చిల్డ్రన్ హోమ్ ఆశ్రమ వసతి గృహం సీజ్

చిల్డ్రన్ హెూమ్ రికార్డులను పరిశీలన

లెని చిల్డ్రన్ హెూమ్ నిర్వాహకులు అధికారులకు పొంతనలేని సమాధానం

విశాలాంధ్ర - చింతపల్లి : కోటవుట్ల మండలం కైలాసపట్నం అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తిని ముగ్గురు గిరిజన విద్యార్థులు మృతి చెందిన ఘటనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, అనుమతి లేని చిల్డ్రన్ హెూమ్ లను గుర్తించి సీజ్ చేయాలని ఆదేశించడంతో అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ రామకృష్ణ ఆధ్వర్యంలో మండల పరిషత్, మండల విద్యాశాఖ, మహిళ మరియు శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో కమిటీ ఏర్పాటు చేసి మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) పిడి సూర్యలక్ష్మి తో కలిసి తహశీల్దార్ టి రామకృష్ణ లెని చిల్డ్రన్ హెూమ్, ఎస్టీ సెంటెన్స్, బాల సధన, వెనుకబడిన తరగతుల వసతి గృహలను సందర్శించి వసతి గృహాలలో వండిన భోజనం, వసతి సౌకర్యాల పరిశీలనతో పాటు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా పరిషత్ అతిథి గృహం, అంతర్ల గ్రామాల మధ్య ఏర్పాటు చేసిన లెని చిల్డ్రన్ హెూమ్ ఆశ్రమ వసతి గృహంలో సుమారు 24 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉంటున్నారని, లెని చిల్డ్రన్ హెూమ్ వసతి గృహంలో విద్యార్థిని, విద్యార్థులకు సంబంధించి రికార్డులు లేవని, విద్యార్థులకు వసతి సౌకర్యం ఏర్పాటుకు కావాల్సిన ఆదాయ వనరుల రికార్డులు లేవని, నిర్వాహకులను ప్రశ్నిస్తే విద్యార్థుల ఆధార్ కార్డులు కూడ లేదని గుర్తించడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతంలో గిరిజన విద్యార్థులకు సంబంధించి గిరిజన పాఠశాలలు ఉన్నాయని ఆ పాఠశాలలలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. 24 మంది విద్యార్థులను పాఠశాలలకు తరలించడం జరిగిందని, వారి ఆధార్ కార్డులు ఆధారంగా తల్లిదండ్రులను రప్పించి తల్లిదండ్రులకు పాఠశాలలు, వసతి గృహాలపై కౌన్సిలింగ్ నిర్వహించి, విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ ఆశ్రమ వసతి గృహాలలోనే రక్షణ ఉంటుందని వివరిస్తామన్నారు. అనుమతులు లేని లెని చిల్డ్రన్ హెూమ్ ఆశ్రమ వసతి గృహం సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ ఆదేశాలు వచ్చేంతవరకు సీజ్ చేసిన లెని చిల్డ్రన్ హెూమ్ తెరవరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యుఓ జయ నాగలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారులు పనసల ప్రసాద్, జి బోడం నాయుడు, మండల అడ్మినిస్ట్రేషన్ అధికారి రవీంద్ర, పాడేరు చిల్డ్రన్ ఉమెన్ రైట్స్ ఆర్ ఉర్మిళ, ఉమెన్ మరియు చిల్డ్రన్ రైట్స్ అధికారి వెంకటరమణమూర్తి, ఏసిడిపిఓ రామలక్ష్మి, సీఐ రమేష్, ఎస్సై అరుణ్ కిరణ్, ఆర్ఐ ఎం క్రిష్ణమూర్తి, వీఆర్వోలు ఎస్ కృష్ణారావు, ఎస్ విష్ణు, మహిళా పోలీస్ ఎం సునీత కుమారి, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్త నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

కృషి స్కూల్లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర - సీతానగరం : భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వజయంతి కార్యక్రమంను గెడ్డలుప్పి కూడలిలో ఉన్న కృషిస్కూల్లో విద్యార్థిని విద్యార్థులు నిర్వహించారు.ముందుగా విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశానికి 6వ ప్రధానిగా పనిచేసిన రాజీవ్ గాంధీ పేదరిక నిర్మూలన, కమ్యూనికేషన్, టెక్నాలజీ రంగాలకు గట్టిపునాదులు వేశారన్నారు. అయన చేసిన విశేష సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారత రత్న అవార్డును ఇవ్వడం జరిగిందన్నారు. భారత దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉండ దానికి ఆయన చేసిన కృషిను కరస్పాండెంట్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఉపాధ్యా యులు వివరించారు.

మన్యం జిల్లాలో 24 మంది ఎస్ఐలకు బదిలీ

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లాలోని24 మంది సబ్ ఇన్స్పెక్టర్లకు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పార్వతీపురం ఎస్బిలో పని చేస్తున్న వై.సింహాచలంను బలిజిపేట ఎస్సైగా, అక్కడ ఎస్సైగా పాపారావును విఆర్‌కు బదిలీ చేశారు. పార్వతీపురం పట్టణ ఎస్సైబి2 గా పని చేసిన బి.రవీంద్ర రాజును దిశ సెల్ కు బదిలీ చేయగా, ఆయన స్థానంలో విఆర్‌లో ఉన్న ఎం.గోవిందను నియమించారు. ఎంవి రమణను సాలూరు పట్టణ ఎస్సై-1 గా, కె.వెంకటసురేష్ ను సాలూరు గ్రామీణ ఎస్సై గా, కె.సీతారాములను మక్కువ ఎస్ఐగా, పి.నరసింహమూర్తిను పాచిపెంట ఎస్సైగా, జి శ్రీనివాసరావును కొటియా ఎస్సైగా కె.ప్రయోగమూర్తిను పాలకొండ ఎస్సైగా, జి.కళాధర్‌ను వీరఘట్టము ఎస్ఐగా నియమించారు. డి. అనిల్ కుమార్ ను బత్తిలి ఎస్సైగా, పి.రమేష్ నాయుడును గరుగుబిల్లి ఎస్సైగా నియమించారు. విఆర్లో ఉన్న పది మంది ఎస్ఐలకు పోస్టింగ్లు ఇచ్చారు.

ఇంట్లోనే అంగన్వాడి సెంటర్

విశాలాంధ్ర- జీకే వీధి : మండలం లోని దేవరపల్లి పంచాయితీ సాగులు గ్రామంలో అంగన్వాడి భవనానికి కూడా నోచుకోలేని దుస్థితి నేటికీ నెలకొని ఉంది. అంగన్వాడి భవనం లేక సిబ్బంది తన ఇంట్లోనే అంగన్వాడి కేంద్రం నడుపుతున్నారు. ఈ విషయమై ఎన్నోసార్లు అధికారులకు విన్న వించుకున్నా, అధికారులు మాత్రం అంగన్వాడి భవనం మంజూరు చెయ్యడం లేదని వారు చెప్పారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన ఎంతమంది నాయకులు మారిన సాగులు గ్రామానికి ఎటువంటి అభివృద్ధి జరగడం లేదనీ, గ్రామానికి అంగన్వాడి భవనం నిర్మించండి అంటూ ఆ ఊరు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

ఎంఈవో- 1ల బదిలీలు చేపట్టాలి

విశాలాంధ్ర - పార్వతీపురం : మండల విద్యా శాఖాధికారులు -1లకు జీరో సర్వీస్ తో బదిలీలు చేపట్టాలని కోరుతూ ఏపీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కు మంగళవారంలేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు ఎంఈఓ -1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం తెలిపారు. ఎంఈవో-1లకు దాదాపు ఏడేళ్లుగా బదిలీలు జరగలేదని, ఈకారణంగా 2017 నుండి పనిచేస్తున్న స్థానాల్లోనే చాలామంది ఎంఈవోలు పని చేస్తున్నారన్నారు. కావున బదిలీలకోసం ఎంఈవో 1లు ఎదురు చూస్తున్న పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉద్యోగుల బదిలీలకు అనుమతించిన దృష్ట్యా ఐదేళ్ళు ఒకే చోట పూర్తి చేసుకున్న ఎంఈవో 1 లకు బదిలీలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తూ విద్యాశాఖా మంత్రికి తమ సంఘ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై విద్యా శాఖ మంత్రి స్పందించాలని ఆయన కోరారు.

పదోతరగతి విద్యార్థిని తిరిగి చేర్పించిన ఉపాధ్యాయుడు

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి మానేసిన కర్రోతు ధనుష్ కుమార్ ఫ్రీఫైర్ గేమ్స్ అలవాటుపడి గతమూడు నెలలుగా పాఠశాలకు గైర్హాజరు కాగా అతన్ని మోటివేట్ చేసి పాఠశాలలో రీజాయిన్ చేయడంలో పాఠశాల బయాలజీ అసిస్టెంట్ గంట.సోమశేఖర రావు హెచ్ఎం ఇళ్లా ప్రసన్నలక్ష్మి ఉపాధ్యాయుల అభినందించారు. విద్యార్థి తల్లిదండ్రులు జీవనోపాధి నిమిత్తం హైదరాబాద్ వలస వెళ్ళడం జరిగిందని, మాస్టారు ఫోన్ ద్వారా తల్లిదండ్రులను, స్వయంగా పెదబోగిలలో ఉంటున్న విద్యార్ధిని తరచూ సంప్రదిస్తూ విద్యార్థిని తిరిగి చదువుపై ప్రోత్సహించేలా చేసిన కృషిని అనంత అభినందించారు. పదవతరగతిలో డ్రాప్ ఔట్ కావడం తిరిగి చేరడం మంచి పరిణామమని విద్యాకమిటీ చైర్మన్ కూడా తెలిపారు.

160 కిలోల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - జిమాడుగుల : ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతానికి తరలిస్తున్న 160 కిలోల గంజాయిని స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి పాడేరు ఏ ఎస్ పిధీరజ్ మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ముందస్తు సమాచారంతో ఉరుము కూడలి వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. చింతపల్లి వైపు నుంచి వస్తున్న ఆటోను ఆపి తనిఖీ చేయగా నాలుగు గున్ని బ్యాగులలో 160 కిలోలు గంజాయిని ఉన్నట్టు గుర్తించారు. రవాణాకు పాల్పడిన చింతపల్లి మండలం, బలపం పంచాయతీ, గుంజి వీధి గ్రామానికి చెందిన 1,కొర్ర మోహన్ రావు, కొత్తపాలెం పంచాయతీ, కడ శిల్ప గ్రామానికి చెందిన 2, కొర్ర సన్యాసిరావు ఈ ఇద్దరి నిందితులకు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. పట్టుపడున గంజాయి, రవాణాకు ఉపయోగించిన ఆటో, రెండు సెల్ఫోన్లను సీజ్ చేశారు. కాగా పరారీలో ఉన్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఒకరితోపాటు, చింతాపల్లి మండలానికి కొర్ర రామన్న, ఇద్దరు నిందితులను త్వరలో పట్టుకొని అరెస్ట్ చేస్తామని వెల్లడించారు.

పరిశోధనా ఫలితాలు రైతులకు అందించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం : వ్యవసాయ పరిశోధనా ఫలితాలను రైతుల ఆదాయం పెంచుటకు వారికి అందుబాటులోనికి తీసుకురావాలని జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయం సమావేశమందిరంలో రస్తాకుటుంబాయి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కృషి విజ్ఞాన కేంద్రంలో ఉద్యాన, పౌల్ట్రీ, న్యూట్రిషియన్ వంటి అంశాలలో చేస్తున్న పరిశోధనలను గూర్చి శాస్త్రవేత్తలు జిల్లా కలెక్టరుకు వివరించారు. వారు తయారుచేసిన వస్తువులను అందజేసారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా ఆర్థికాభివృద్ధికి వ్యవసాయ పరిశోధనలు తోడ్పాటునందించాలని కోరారు. కృషి విజ్ఞాన కేంద్రం పరిశోధనా ఫలితాలను రైతుల చెంతకు తీసుకువెళ్లాలని, జిల్లా వాతావరణానికి సరిపోయే నూతన వంగడాలు అందించాలని, అవగాహనా కార్యక్రమాలు, శిక్షణా తరగతులు నిర్వహించాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల సిబ్బంది శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకొని పనిచేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించాలని తెలిపారు. జీడిమామిడిలో సరాసరి దిగుబడి తక్కువగా ఉందని శాస్త్రవేత్తలు తెలుపగా, అధిక దిగుబడి సాధించుటకు మెరుగైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సరాసరి దిగుబడి ఎంత వస్తుందనేదానిపై ఖచ్చితమైన వివరాలు యూనిట్ వారీగా సేకరించాలని తెలిపారు. జిల్లాలో పైనాపిల్, పసుపు ప్రాసెసింగు యూనిట్ల స్థాపనకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. జిల్లాలోఎక్కువగా సాగయ్యే పైనాపిల్ లో మారిసష్ వెరైటీ, పసుపులలో అధిక దిగుబడి, నాణ్యత గల ప్రగతి రకం నూతన వంగడాలు జిల్లాలో ప్రవేశపెట్టాలని తెలిపారు. గుమ్మలక్ష్మీ పురం పురం మండలంలో40 హెక్టార్లతో మారిషష్ రకం పైనాపిల్ సాగుకు విత్తనమొక్కలు తెప్పించాలని అధికారులను ఆదేశించారు. రస్తాకుటుంబాయి కృషి విజ్ఞాన కేంద్రం వారు ఈ మండలాన్ని దత్తత తీసుకొని సాగుచేయుటలో, విస్తీర్ణం పెంచుటకు రైతులకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. మనబడి-మనతోట కార్యక్రమం ద్వారా జిల్లాలో గల అన్ని పాఠశాలలు, వసతిగృహాలలో ఆకుకూరలు, కాయగూరలు పండించుటకు కావలసిన విత్తనాలు సరఫరా చేయాలని, ఆకుకూరలు విత్తనాలు ఎక్కువగా ఉండేటట్లు విత్తన ప్యాకెట్లను అందించాలని తెలిపారు. సాగు విధానంపై అవగాహన కల్పించుటకు డాక్యుమెంటరీ ఫిల్ము రూపొందించాలని శాస్త్రవేత్తలకు తెలిపారు. జిల్లాలో సిరిధాన్యాలు సాగును పెంచాలని, రస్తాకుటుంబాయి కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి సిద్ధంగా పండే సిరిధాన్యాలతో న్యూట్రిషియన్ శాస్త్రవేత్తలు తయారు చేస్తున్న వస్తువులపై వి.డి.వి.కె. సభ్యులకు శిక్షణ యిచ్చి, అక్కడ నదుపాయాలను వినియోగించుకొని అక్కడే తయారు చేసుకొని, అమ్ముకొనుటకు చర్యలు తీసుకోవలసినదిగా జిల్లా డి.ఆర్.డి.ఎ. ప్రోజెక్టు డైరెక్టరును ఆదేశించారు. తయారు చేసే వస్తువులను మన్యం జిల్లా బ్రాండ్ తో మార్కెటింగు చేయాలన్నారు. అదే విధంగా మిల్లెట్స్ తో క్యాండీ తయారీ యూనిట్ నెలకొల్పాలని, ఉత్పత్తి ప్రారంభించి నట్లయితే పాఠశాలలకు మధ్యాహ్న భోజనంలో అందించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పౌల్ట్రీ సంబంధించి త్వరగా పెరిగే గ్రామప్రియ, శ్రీనిధి రకాల అయిదు వేల కోడిపిల్లలను డి.ఆర్.డి.ఎ. ద్వారా స్వయం సహాయక బృందాలకు అందించాలని తెలిపారు. ఉద్యాన పంటలు విస్తీర్ణం పెంచుటకు రైతుల వివరాలతో నివేదిక తయారుచేయాలని, సాగుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈసమావేశంలో డి.ఆర్.డి.ఎ. ప్రోజెక్టు డైరెక్టరు వై. సత్యం నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, కుటుంబాయి కృషివిజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటరు ఎస్. ధృవ, శాస్త్రవేత్తలు ఎస్. శ్రీనివాసరాజు, జి.అమృతవీణ, ఎ. స్రవంతి, జి. అను, వై.ఉమాజ్యోతి, ఉద్యానశాఖ అధికారులు పాల్గొన్నారు.

అనధికార వసతి గృహాలపై చర్యలు తీసుకుంటాం

ఐటీడీఏ పీవో వి.అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గిరిజన ప్రాంతంలో అనధికారకంగా నిర్వ హిస్తున్న వసతి గృహాలపై చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ స్పష్టం చేశారు. కోటవురట్ల మండలం కైలాసపట్నం ప్రైవేటు వసతి గృహంలో కలుషిత ఆహారం తిని అనారోగ్యానికి గురై కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను మంగళవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలుషిత ఆహారం తిని అనంతరం స్వగ్రామాలకు వెళ్లిపోవడం వలన ఐటీడీఏలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అందర్నీ గుర్తించి ఆసుపత్రులకు తరలించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏజెన్సీలో నిర్వహిస్తున్న ప్రైవేటు వసతి గృహాలను రిజిస్టర్ చేశారా లేదా అని గుర్తించి మూసివేతకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనధికార వసతి గృహాల ను తనిఖీ చేయడానికి విద్యాశాఖ, ఐ సిడిఎస్ అధికారులతో కమిటీ వేసామని చెప్పారు. చింతపల్లి మండలంలో ఒక ప్రైవేటు వసతి గృహాన్ని మూసివేయడం జరిగిందని అన్నారు. అనంతగిరి మండలం కాశీ పట్టణంలో ఒక వసతి గృహాన్ని గుర్తించి అక్కడున్న చిన్నారులను ప్రభుత్వ ఆశ్రమం పాఠశాలలకు తరలిస్తున్నామని చెప్పారు. అస్వస్థత కు గురైన చిన్నారులలో ఏడుగురిని ప్రైవేట్ ఆస్పత్రిలోనూ 20 మందిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలోనూ, 38 మందిని కేజీహెచ్ లోను చేర్పించి చికిత్స అందిస్తున్నామన్నారు. పాడేరు జనరల్ ఆస్పత్రిలో ఎనిమిది మంది చికిత్స పొందుతున్నారని చెప్పారు. మృతి చెందిన ముగ్గురు చిన్నారులు తమ దృష్టికి రాకపోవడం వల్ల మృతి చెందారని అన్నారు. మృతి చెందిన చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని చెప్పారు . అస్వస్థత కు గురైన చిన్నారులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఇప్పటికే కొంతమంది కోరుకున్నారని చెప్పారు. అందరూ కోలుకున్నాక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చేర్పిస్తామన్నారు. తల్లిదండ్రులకు సరైన అవగాహన లేక ప్రైవేట్ వసతి గృహాలకు పంపిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ కొండలరావు, ఎస్ డి సి శర్మ తదితరులు పాల్గొన్నారు.

బావిలో దూకి ఇద్దరు యువతులు మృతి

విశాలాంధ్ర - పాచిపెంట : ఇద్దరు గిరిజన యువతులు బావిలో శవాలై కనిపించిన విషాదకర ఘటన పార్వతిపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం బోర మామిడి గిరిజన గ్రామంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. మన్యం జిల్లా పాచిపెంట మండలం బొర్రమామిడి పంచాయతీ బొడ్డపాడు గిరిజన గ్రామానికి చెందిన సేబి సంబురమ్మ (24), పోయి లక్ష్మి (19) గ్రామ సమీపంలో ఉన్న బావిలో మంగళవారం ఉదయం శవాలై కనిపించారు. పాచిపెంట పోలీసులు తెలిపిన వివరాలీలా వున్నాయి. సంబురమ్మ కు ఈ మధ్యకాలంలో వివాహం కుదిరింది. కొన్ని మనస్పర్థలు కారణంగా వివాహం రద్దు అయింది. వివాహం రద్దు కావడంతో సంబురమ్మ మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకోవాలని వరసకి సోదరైన పోయి లక్ష్మికి తెలిపింది. ఇద్దరూ కలిసి అన్యోన్యంగా తిరగడంతో నువ్వు లేని ప్రపంచంలో నేను ఉండా లేనని నీతో పాటు నేను ఆత్మహత్య చేసుకుంటానని పోయి లక్ష్మి సంబురమ్మకు తెలిపింది. ఇద్దరు ఆత్మహత్య చేసుకోని నిర్ణయించుకొని సోమవారం అర్ధరాత్రి సమయంలో గ్రామ సమీపంలో ఉన్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఉదయం బావిలో యువతలను గుర్తించిన స్థానికులు పోలీసులు సమాచారము అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంచి ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర - సీతానగరం : 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి.పగడాలమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఆర్.వెంకంపేట ఉన్నత పాఠశాలను సందర్శించారు. 10వతరగతి విద్యార్థులకు పలుసూచనలు చేశారు.పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెతో పాటు మండల విద్యాశాఖ అధికారి సూరిదేవుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలోని మోడల్ ఫౌండేషన్ స్కూల్ ఎంపీపీఎస్ పాఠశాలలో కార్యక్రమాలను రాష్ట్ర మోడల్ ఫౌండేషన్ స్కూల్ టీం పరిశీలన చేసింది. ఈకార్యక్రమంలో ఒకటి, రెండు తరగతుల పిల్లలకు కార్యక్రమాలను పరిశీలించారు.అంగన్వాడీలోని పిల్లలు అభ్యసన కార్యక్రమాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని జి దేవుడమ్మ, జిల్లా ఎఎంఓ బి శ్రీనివాసరావు. ఏపీఓ వై హరిప్రసాద్ , రాష్ట్ర ప్రదం టీము సభ్యురాలు గీత రమ్య, జిల్లాప్రథం టీం కిరణ్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రపంచ దోమల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లిలోని పి హెచ్ సి నందు ప్రపంచం దోమల దినోత్సవం ను మంగళవారం డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్ పరిధిలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దోమలు దినోత్సవం ఆగస్టు 20నా 1897సంవత్సరం లో బ్రిటిష్ శాస్త్రవేత్తడాక్టర్ రోనాల్డ్ రాస్ దోమలు వలన మనుషులకు మలేరియా వస్తుందని కనుగొనటం జరిగింది ,ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎన్ వి బీడీ సీ ఫీ (నేషనల్ వేక్టర్ బోర్న్ డీజిస్ కంట్రోల్ ప్రోగ్రామ్)ద్వారా కిటకా జానీతక్రిమి సంహారిని మందు ను ఇళ్లలో పిచకారి చేయటం దోమ తెరల వాడడం వాటి గూర్చి అవగాహన కల్పించారు నీటి నిల్వ లు తొలిగించుట మురికి గుంటలులో లార్వా మందు పోయుట పరిసరాల పరిశుభ్రత పాటించాలని అలాగె ఫ్రైడే డ్రైడే వంటి కార్యక్రమం లు చేయటం వలన దోమలను నివారించుచుని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భద్రకాళి, పున్నమ్మ, చంద్రమ్మ, పార్వతి, మంగ, శ్రీనివాస్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మారేడుమిల్లి స్థానిక ఆశ్రమ పాఠశాల ను రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మంగళవారం సందర్శించారు. ముందుగా బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అన్ని సౌకర్యలు సక్రమంగా ఉన్నాయా లేదా అని ఆరా తీయగా ఎచ్ ఎం విద్యార్థులకు వసతి గృహం లో సరి పడే గదులు లేవని . నీళ్లు పంపు ఒక్కటే ఉండడం తో నీళ్ల సమస్య ఉండిని కలెక్టర్ ద్రుష్టికి తీసుకెళ్లారుకలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం వంటసాలను, స్టోర్ రూమ్ ని పరిశీలించి పరిసర ప్రాంతంలు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. బాలికల హాస్టల్లో డైనింగ్ హాల్ లేదని గుర్తించి సమస్య వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యుటీ తహసీల్దార్ బాలాజీ, ఎహ్ఎం.రామారావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రాణ వాయువు అందించేవి మొక్కలు

విశాలాంధ్ర - చింతపల్లి : పర్యావరణ పరిరక్షణతో పాటు, ప్రాణవాయువును అందించే వృక్ష సంపదను పెంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. సుమారు 25 ఎకరాల డిగ్రీ కళాశాల మైదానంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సరఫరా చేసిన వివిధ జాతులకు చెందిన సుమారు 563 మొక్కలను ఆ పథకం ఏపీఓ కే లక్ష్మీనారాయణమూర్తి, కళాశాల అధ్యాపకులు విద్యార్థులతో కలిసి ఆమె నాటారు. నాటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేది మొక్క అన్నారు. వృక్ష జాతులు ప్రాణవాయువును ప్రసాదించడమే గాక, ఫల సాయాన్ని, నీడను కూడా అందిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. "మా కి నామ్ పే ఏక్ పేడ్" (అమ్మ పేరిట ఒక మొక్క) పేరిట ప్రతి విద్యార్థి చేత మొక్క నాటించడం జరిగిందన్నారు. ఆ మొక్కను సంరక్షించే బాధ్యత ఆ విద్యార్థి పైనే ఉంటుందన్నారు. ఈ విధంగా పెంచిన మొక్క వద్ద తన తల్లితో సెల్ఫీ తీసుకుని వాట్సాప్ గ్రూప్ లలో అప్లోడ్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరిలో ఇటువంటి ఆలోచనలను వచ్చే విధంగా చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా మొక్కలు సరఫరా చేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో కే లక్ష్మీనారాయణమూర్తిని కళాశాల అధ్యాపకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస పాత్రుడు, అధ్యాపకులు డాక్టరు రమణ, లీల పావని, రవీంద్రనాయక్, ఈశ్వరరావు, జగత్ రాయ్, శివరాం కుమార్, శ్రీనివాసరాజు, రవీంద్ర బాబు, నాగరాజు, ఇతర అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్య కోసం పంపితే విగత జీవులుగా పంపారు

కడుపు కోతతో కన్నీటి పర్యంతమవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

విశాలాంధ్ర - చింతపల్లి (అల్లూరి జిల్లా) : విద్య కోసం పంపిస్తే తన బిడ్డలను విగత జీవులుగా పంపించారని సోమవారం నాటి ఘటనలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబ సభ్యులు బోరు మంటున్నారు. పరిశుద్ధత అగ్ని స్తుతి ఆరాధన అనాథాశ్రమం పేరుతో విద్యను అందిస్తామని చెప్పి కల్తీ ఆహారం పెట్టి తమ బిడ్డల ప్రాణాలు తీశారని మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మండలంలోని అంజలి శనివారం, కిటుముల పంచాయతీల నుంచి వెళ్లి ఆ ఆశ్రమంలో విద్యనభ్యసిస్తున్న ముగ్గురు విద్యార్థులు మృతి చెందడంతో ఈ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి మాట్లాడుతూ కోటవురట్ల మండలం కైలాస పట్టణంలో ఒక మత సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న వసతి గృహంలో ఉంటూ 86 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో, కాలేజీలలో చదువుకుంటున్నారన్నారు. విసాహారం తిని ముగ్గురు గిరిజన విద్యార్థులు (ఇద్దరు ఆడపిల్లలు ఒక బాలుడు) చిటిముల పంచాయితీ నిమ్మలపాలెం గ్రామానికి చెందిన.తాబేలు జాషువా అంజలి శనివారం పంచాయతీ జంగం చెట్టు గ్రామానికి చెందిన కోర్ర సద్దు, కొయ్యూరు మండలం డోనూరు పంచాయతీకి చెందిన రెల్లల పాలెం గ్రామానికి చెందిన గెమ్మేల భవాని లు మృత్యువాత పడడం విచారకరమన్నారు. ఇంకా 27 మంది అస్వస్థత గురై వివిధ ఆసుపత్రులలో వైద్య సేవలు పొందుతున్నారని, వారిలోనూ పలువురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. వారిలో ఐదుగురిని సోమవారం ఉదయం విశాఖ కేజీ హెచ్ కు తరలించినట్లు తెలిసిందన్నారు. వారందరికీ మెరుగైన వైద్యం అందించి ప్రాణ హాని లేకుండా చూడడంతో పాటు మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్ చేశారు.

పర్యాటక, ఆతిథ్య రంగాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం : పర్యాటక, ఆతిథ్య రంగాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తించాలని పారిశ్రామిక రంగ ప్రతినిధులు కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో నూతన పారిశ్రామిక విధానంక్రింద తయారి, సేవా రంగాలకు పెట్టుబడి రాయితీ, స్టాంప్ డ్యూటీ, విద్యుత్ రాయితీ, భూ మార్పిడి, జిఎస్ టి, వడ్డీ రాయితీ తదితర అంశాల్లో వివిధ రేట్లలో ప్రభుత్వ రాయితీ కల్పించిందన్నారు. ఎస్.సి, ఎస్.టి పారిశ్రామిక వేత్తలకు వివిధ విభాగాల్లో 45 శాతం నుండి వంద శాతం వరకు రాయితీ ఉందన్నారు. నూతన పారిశ్రామిక విధానం పై సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ మేరకు పారిశ్రామిక రంగ ప్రతినిధులు పి.వి.ఎస్ రామ్మోహన్ రావు తదితరులు మాట్లాడుతూ సింగిల్ విండో విధానంలో అన్ని అనుమతులు క్లియర్ కావాలని కోరారు. ప్రోత్సాహకాలు ఆయా రంగాలు వారీగా ఏర్పాటు చేసి త్వరగా విడుదల చేయాలని సూచించారు. నిరభ్యంతర పత్రాలను ఐదు సంవత్సరాల కాల వ్యవధికి జారీ చేయాలని పేర్కొన్నారు. పర్యాటక, ఆతిథ్య రంగాన్ని సేవా రంగాలుగా పరిగణన చేస్తున్నారని వాటిని పారిశ్రామిక రంగంగా గుర్తించాలని కోరారు. విద్యుత్ ధరలను ప్రక్క రాష్ట్రాల ధరలు మేరకు సవరించి, ఐదు సంవత్సరాల వరకు కొనసాగించాలని సూచించారు. జిల్లా పరిశ్రమల కేంద్రంలో బిజినెస్ సెంటర్ ఒకటి ఏర్పాటు చేసి పారిశ్రామిక సందేహాలు నివృత్తి, సూచనలు చేయాలని కోరారు. నిర్వహణ వ్యయం తక్కువగా ఉండుటకు తోడ్పడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు ఎపి చాంబార్ ఆఫ్ కామర్స్ తరపున వినతి పత్రాన్ని అందించారు.ఈసమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం. వి.కరుణాకర్, సహాయ సంచాలకులు పి.సీతారాము, రామ కృష్ణ, ఐపిఓ కిరణ్, జిల్లా భూగర్భ జలాల అధికారి ఏ రాజశేఖర రెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరు పతయ్య, జిల్లా రవాణా అధికారి ఎం శశి కుమార్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎల్ అశోక్ కుమార్, జిల్లా కార్మిక శాఖ అధికారి రామ కృష్ణ, పారిశ్రామిక ప్రతినిధులు ఉదయభాను పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌కు స్థల పరిశీలన చేసిన తహశీల్దార్

విశాలాంధ్ర - పాచిపెంట : మండల కేంద్రమైన పాచిపెంటలో అన్నా క్యాంటీన్ నిర్మాణమునకు తహసిల్దార్ డి రవి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు మంగళవారం స్థల పరిశీలన చేశారు. ప్రతి గిరిజన మండలానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ మంజూరు చేస్తున్నారని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మాత్యులు మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి ఇటీవల జరిగిన పారమ్మ కొండ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో వివరించారు. ఈ మేరకు 50 - 50 ప్రదేశంలో స్థల పరిశీలన చేయాలని మండల తహసిల్దార్ డి.రవిని ఆదేశించారు. ఈ మేరకు గిరిజనులు అత్యధికంగా వచ్చి నివాసముండే స్థలాలను మంగళ వారం తహసిల్దార్ బృందం పరిశీలించారు. గిరిజన గిరిజనేతరులకు అనుకూలంగా అందుబాటులో ఉండే స్థల పరిశీలన కోసం తాసిల్దార్ బృందం మంగళవారం మండల కేంద్రమైన పాచి పెంట లో పరిశీలన చేశారు. ఇ0దుకు గానుఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ప్రధాన రహదారికి ఆనుకొని ఉండే స్థలం ఆమోదయోగ్యంగా ఉంటుందని భావించి స్థల పరిశీలన చేశారు. ఇప్పటికే ఆర్టీసీ కాంప్లెక్స్ కి చెందిన చాలావరకు స్థలం కబ్జాకు గురవుతున్న నేపద్యంలో బౌండ్రి ఫిక్స్‌సిన చేసి మెయిన్ రోడ్డుకు ఫేసింగ్ ఇస్తూ అన్నా క్యాంటీన్ నిర్మాణమునకు అనుకూలమని భావించారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి టి రాజశేఖర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ విఆర్ఓ సర్వేయర్ పాల్గొన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవంపై పెదవలసలో అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - జికే వీధి : ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ సిబ్బంది మండలంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమల ద్వార వ్యాపించే వ్యాధులపై ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన అలవాట్లు, పరిసరాలు ఇండ్ల చుట్టూ దోమల అభివృద్ధిని నివారించడానికి పాటించవలసిన జాగ్రత్తలపై అవగహన కల్పించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, మెదడువాపు గురించి ప్రజలకు వివరించారు. జిల్లాలో ఎన్.వి.డి.సి.పి కార్యక్రమం ద్వారా ఈక్రింది దోమల నియంత్రణ చర్యలు చేపట్టడం జరుగుతుంది. క్రిమిసంహారక మందు ఇండ్లలో పిచికారి చేయడం, దోమ లార్వా నాశనులు నిల్వ నీటిలో చల్లుట, ఇంటిపరిసరల్లో నీటి నిల్వలు తొలగించుట డ్రై డే పాటించుట కొబ్బరిబోండాల, పాత టైర్లు పగిలిన సీసాలు పాత్రలు తొలగించుట, గంబుసియా చేపలు చెరువులు నీటికొలనులలో వదులుట, దోమతెర లు, పంపిణీ చేసి అవగహన ప్రజలకు భాగస్వామ్యం ద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నుండి రక్షణ కల్పించి ఆరోగ్య సమాజం లక్ష్యంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంశీ, డాక్టర్ పృధ్విషా, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, బాలకృష్ణ పంచాయతీ కార్యదర్శి, ఎస్.మంగ లక్ష్మి ఏఎన్ఎం, సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల్లో అవగాహనతో వ్యాధులు దూరం

విశాలాంధ్ర - బెలగాం : దోమల వ్యాప్తిని అరికట్టడానికి పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయ పార్వతి అన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మలేరియా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సర్ రోనాల్డ్ రాస్ చిత్ర పటానికి డిఎంహెచ్ఓ, వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ పార్వతి మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా మొదలగు వ్యాదులు అవి సోకడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత, డ్రైడే పాటించాలని తద్వారా ఇలాంటి వ్యాదులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించడం, వివిధ శాఖల సమన్వయంతో నివారణ చర్యలు తరచుగా చేపట్టాలన్నారు. ఆరోగ్య విద్య, కళాజాత, గోడ పత్రికలు, కరపత్రాల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రజల బాగస్వామ్యం ద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాదుల నుండి రక్షణ కల్పించి ఆరోగ్యకరమైన సమాజం లక్ష్యంగా పనిచేయాలని కోరారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. జగన్మోహన్ రావు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా దృష్టి సారించాలని, దోమల నియంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టి వారి ఆరోగ్య శ్రేయస్సుపై దృష్టి సారించాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్ కె ప్రోగ్రాం అధికారి రఘుకుమార్, నోడల్ అధికారి ఎం. వినోద్ కుమార్, విబిడి కన్సల్టెంట్ రామచంద్ర, డెమోలు యోగీశ్వరరెడ్డి, సన్యాసిరావు, మలేరియా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్ ద్వారా భోధనను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని జోగంపేట కస్తూరిబా గాంధీ బాలికల జాలయంలో పదవ తరగతి విద్యార్థులకు అందజేస్తున్న ట్యాబ్ ద్వారా విద్యా బోధనను సమగ్ర సర్వ శిక్ష అభియాన్ ఏఎంఓ శ్రీనివాసరావు, ఏపీవో హరిప్రసాదులు మంగళవారం నాడు పరిశీలించారు. బోధన చేస్తున్న సమయంలో ఎదురవుతున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు.